తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
17 ఆగస్టు 2025

పేజీలు : 08




## భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 16(జనంసాక్షి):** వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, చెన్నారావుపేట వెళ్లే రహాదారిలో ముగ్దుంపుర వద్ద, మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో, లో లెవెల్ కాజ్వే లపై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉదృతంగా ప్రవహిస్తున్న మిగతా 8లో..

## ములుగు జిల్లాను పర్యాటక కేంద్రంగా

# అభివృద్ధి చేస్తాం

- ములుగు అంటేనే ఒక స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన ప్రదేశం
- జంగాల పల్లి - రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి సుందరీకరణ
- పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 16(జనంసాక్షి)** : ములుగు మండలం జంగాలపల్లి– రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న మేడారం మహాజాతరకు రూ 135 కోట్ల తో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పర్యాటక అభివృద్ధి లో భాగంగా 6 కోట్లతో పలు జంక్షన్ లో సింబల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 5 కోట్ల రూపాయలతో మేడారం మిగతా 8లో..

## శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు...!



**చెన్నారావుపేట, ఆగస్టు 16 (జనం సాక్షి):** శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని శనివారం చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో శనివారం పలువురిని అలరించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన ముస్లిం చిన్నారి మహమ్మద్ అబ్దుల్ అలైన గోపిక వేషధారణలో, అలాగే ఇదే గ్రామానికి చెందిన పులిశేరు జయదేవ్, పులిశేరు ఆద్యలు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు వేసి పలువురిని ఆకట్టుకున్నారు.



## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

### రాకపోకలకు అంతరాయం

**నెరడిగొండ ఆగస్టు16(జనంసాక్షి):** మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ నుండి అతిబారీ వర్షాలు కురుస్తోంది.ఎగువన కురుస్తున్న వర్షాలకు వరదనీరు కడెం వాగులో చేరి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.వాగ్దరి మాదాపూర్ గ్రామాల మధ్య ఉన్న కడెం వాగు బ్రిడ్జి పైనుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.దింతో జనజీవనం స్తంభించి రాకపోకలు నిలిచిపోయాయి.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మండలంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగి జలమయమయ్యాయి.



## నా కొడుకు చదువుకు సాయం చేయండి

- ఢిల్లీ వర్సిటీలో సీటు సాధించిన కొడుకు వంశీ
- ఫీజు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు
- ఆదుకోవాలని తల్లి వేడుకోలు

**పాలకుర్తి, ఆగస్టు 16 (జనంసాక్షి)** : ఢిల్లీ యూని వర్సిటీలో సీటు సాధించిన తన కొడుకు ఫీజులు కట్టలేక ఓ తల్లి బాధపడుతోంది. ఫీజు కట్టే చివరి తేదీ దగ్గర పడుతుండడంతో ఏం చేయాలో అర్థం కాక సతమతమవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండాకు చెందిన భూక్య మాజికి ఇద్దరు కూతుర్లు, ఓ కుమారుడు ఉన్నారు. 20 ఏళ్ల నుంచి భర్తకు మతిస్థిమితం లేకపోవడంతో ఇండ్లల్లో, హొటల్లో పనిచేస్తూ మాజి తన కూతుర్లిద్దరిని డిగ్రీ వరకు చదివించి పెళ్లి చేసింది. చివరివాడైన కొడుకు వంశీని ఇంటర్ వరకు చదివించింది. ఇటీవలే వంశీ ఆలిండియా మిగతా 8లో..

## కడెం ప్రాజెక్టు వరద ప్రవాహంలో ఒకరు గల్లంతు



**కడెం ఆగస్టు 16(జనం సాక్షి) :** కడెం నారాయణరెడ్డి ప్రాజెక్ట్ వరద ప్రవాహంలో ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. ప్రాజెక్టు మొత్తం 18గేట్లు ఎత్తిన సందర్భంగా కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన టి గంగాధర్ అనే వ్యక్తి శనివారం రోజున కడెం ప్రాజెక్టు సందర్శించడానికి వెళ్లి ప్రాజెక్టు దిగువ ప్రాంతానికి దిగడంతో నీటి ప్రవాహంలో చిక్కుకుపోయాడు, బయటకు వెళ్లడానికి ప్రయత్నించినప్పటికీ ఏమి చేయలేని స్థితిలో ఎలాంటి ఆధారం లేకపోవడంతో కొద్దిసేపు అక్కడే ఉండిపోయాడు. వరద నీరు ప్రవాహం ఉద్రిక్తత ఎక్కువ ఉండడంతో ఈదడానికి ప్రయత్నించి వరదలో కొట్టుకుపోయినట్లు ప్రాజెక్టును సందర్శించడానికి వచ్చిన పలువురు సందర్శకులు వీడియోలు తీయడంతో సమాచారం బయటకు వచ్చింది. ఘటన స్థలంలో ఉన్న పలువురు పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగా హటావుటిన ఎస్సై సాయి కిరణ్ సిబ్బందితోపాటు వెంటనే అక్కడికి చేరుకునీ గాలింపు చర్యలు మొదలుపెట్టినట్లు పేర్కొన్నారు. మిగతా విషయాలు తెలియల్సి ఉంది.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గూడూరు విద్యార్థులు ఎంపిక

• ఫిజికల్ డైరెక్టర్ చిట్యాల యాదగిరి



పాలకుర్తి, ఆగస్టు 16 (జనంసాక్షి): రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు జనగామ జిల్లా, పాలకుర్తి మండలం, జడ్పీహెచ్ఎస్ గూడూరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిట్యాల యాదగిరి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ క్రీడా పోటీలు రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీలలో జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ పోటీలలో భూక్యా రాకేష్, కీర్తి శ్రీకల ఎంపిక అయ్యారని చిట్యాల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. శైలజ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ద్వారకపేట ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



నర్సంపేట ఆగస్టు 16 (జనంసాక్షి): నర్సంపేట పట్టణంలోని ద్వారకాపేట లోని శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, ఆలయంలో ద్వారకా గోవిందుడికి పిల్లన గ్రోవి శ్రీకృష్ణ స్వామికి తులసి పూలమాలాలతో శత సప్రాది పూజలు అర్చకులు శ్రీ ఆరుట్ల శ్రీధరాచార్యులు చేశారు అధిక సంఖ్యలో మహిళలు పూజల్లో పాల్గొన్నారు, ఆనంతరం వికాస తరంగిణి శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ భగవద్గీత పారాయణం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మహిళలు భక్తులు వికాస తరంగిణి నర్సంపేట శాఖ బాధ్యులు భక్తులు పాల్గొన్నారు, అనంతరం తీర్థ ఘోష్టి సాపాటు తొ కార్యక్రమం ముగిసింది.

## ప్రతిభ కనబరిచిన 10 విద్యార్థులకు పూర్వ విద్యార్థి చేయూత



గణపురం, ఆగస్టు 16(జనంసాక్షి): గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి ఆర్థిక చేయూతనందించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1964 –71 మధ్య గణపురం పాఠశాలలో విద్యను అభ్యసించిన నల్లు సూర్యప్రకాశ్ రెడ్డి( విశ్రాంత బ్యాంకు ఉద్యోగి)2024బ25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానాన్ని పొందిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 12 వేల నగదును వారి తల్లిదండ్రులైన తల్లిదండ్రులు నల్లు నరసింహా రెడ్డి, యశోదాదేవి ల జ్ఞాపకార్థం బహుమతిగా అందజేశారు. నగదు బహుమతి అంజలి అనూక్ విద్యార్థులు పొందారు. ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తానని ఆయన ఆయనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

పెద్దవంగర ఆగస్టు 16(జనంసాక్షి): భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శనివారం రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున తహసీల్దార్ మహేందర్,ఎంపీడీఓ వేణుమాధవ్ తో కలిసి మండల కేంద్రంలో చెరువును కట్టను మత్తడి ని పరిశీలించారు. మండల అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లస్కర్, అధికారులు సిబ్బంది,పాల్గొన్నారు.

# వికలాంగుల డివిజన్ స్థాయి సమావేశం

• అధ్యక్షత వహించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి



కాటారం ఆగస్టు 16 (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి డివిజన్ స్థాయి సమావేశం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతులు ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జులు రుద్రారపు రామచందర్ మాదిగ, దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగలు మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ లు విచ్చేసి ఈనెల 20వ తారీఖున మంథనిలో జరగబోయే సన్నాహక సదస్సును విజయవంతం చేయడానికి కాటారం డివిజన్లోని మండలాలలో ఉన్న అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు వికలాంగులు వృద్ధులు వితంతువులు పెన్షన్ దారులు పాల్గొనాలని వృద్ధులకు వితంతువులకు పెన్షన్ దారులకు 4000 మరియు వికలాంగులకు 6000 రూపాయలు సాధించే దిశగా అందరూ మంథనికి విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోనోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులుశంకర్ చిట్యాల సమ్మయ్య మాదిగ మండల సీనియర్ నాయకులువికలాంగుల కాటారం మండల అధ్యక్షులు గోగు రవీందర్ మహాదేవపూర్ వికలాంగుల మండల అధ్యక్షులు సమ్మయ్య కాటారం మండలం మహిళా అధ్యక్షురాలు దేవక్కవిహెచ్పీఎస్ నాయకులు వృద్ధులు వికలాంగులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు .

# గీతా పారిశ్రామిక సంఘం భూమిని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

• రేగొండ మండలం కనిపర్తి గౌడ కులస్తులు

• స్థలాన్ని పరిశీలించిన కోర్టు అడ్వకేట్ కమిషనర్ విష్ణు



రేగొండ ఆగస్టు 16 (జనంసాక్షి): గీత పారిశ్రామిక సహకార సంఘం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కనపర్తి గౌడ కులస్తులు కోరుతున్నారు. మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన 200 కుటుంబాలు సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొని 18 ఎకరాల 30 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు ముత్యాల తిరుపతి గౌడ్ తెలిపారు. కాగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గౌడ కులస్తుల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించగా భూపాలపల్లి జిల్లా కోర్టులో దాఖలు చేసినట్లు తెలిపారు. సోమవారం జిల్లా కోర్ట్ జడ్జి ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి అడ్వకేట్ విష్ణు పంపించగా శనివారం ఆయన కనపర్తి గ్రామానికి చేరుకొని గౌడ కులస్తుల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ తాళ్లు ఎక్కి కళ్ళు అమ్ముకొని జీవనోపాధి గడుపుతుంటే కొందరు వ్యక్తులు తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 30 ఏళ్ల క్రితం భూమిని కొనుగోలు చేసి తాటి చెట్లు పెంచుకుందామని తెలిపారు. వృత్తిపై ఆధారపడి జీవించే మమ్మల్ని ఇబ్బందులకు గురిచేసి మా భూమిని కాజేయాలని చూస్తున్న వారిపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందో ళన చర్యలు చేపడతామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ ం, అధికారులు మాకు సహకరించి మా భూమిని కబ్జా చేయకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు శ్రీపతి స్వామి గౌడ్, గౌడ కులస్తులు భద్రయ్య, శ్రీహరి, రవి, రఘుపతి, అర్జున్, రమేష్, నారాయణ, స్వామి, భాస్కర్, శ్రీధర్, నాగరాజు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



నల్లబెల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి): ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని లెంకాలపెల్లి, నందిగామ గ్రామాల మధ్య గల ముద్దునూరు లో లెవెల్ కాజ్వే పై ప్రవహిస్తున్న వరద ఉధృతిని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ అధికారులకు, పోలీస్ శాఖ వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి లెంకాలపెల్లి, నందిగామ గ్రామాల మధ్య గల ముద్దునూరులో లెవెల్ కాజ్వే పై సుమారుగా 8 ఫీట్ల ఎత్తు వర్షపు నీరు ప్రవహిస్తుందన్న విషయాన్ని తెలుసుకున్న ఎస్సై గోవర్ధన్ ఆ మార్గం గుండా ప్రయాణికులు ఎవరు వెళ్లకుండా తగిన ఏర్పాట్లు చేసి ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ లను కాపలాగా ఉంచాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ ఎస్సై గోవర్ధన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పుకృష్ణ, ఎంపీడీవో రవి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి

• నర్మద



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 16 (జనంసాక్షి) :స్టేషన్ ఘన్పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్మదకు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం జరిగింది .స్వాతంత్ర్య దినోత్సవ వేడు కల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా స్థాయిలో పంచాయతీ విభాగంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గూగులోతు నర్మద కు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందజేసారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నర్మద మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని, మరింత బాధ్య తతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ ప్రశంసాపత్రం అవార్డు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, డిపిఓ స్వరూప రాణి తో పాటు జిల్లా, మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- వర్షపు నీరు హాస్పిటల్ లోకి రాకూడదు
- భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు
- వంద పడకల ఆసుపత్రి పరిశీలన





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో మూడో అంతస్తు భవనం నిర్మాణంలో ఉన్నందున కింద హాస్పిటల్ కు వచ్చేవారికి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షపు నీరు హాస్పిటల్ లోనికి రాకుండా చర్యలు చేపట్టాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిని శనివారం ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పోలీస్ ఔట్ పోస్ట్, సెక్యూరిటీ సిబ్బందిని పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఆసుపత్రిలో ప్రధాన ద్వారం వద్ద ఉండే ఐసీయూలో అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పిల్లల వార్డు, ఇతర వార్డుల్లోకి వర్షపు నీరు వచ్చిన విషయంపై సంబంధిత ఏఈ రవి కిరణ్ తో మాట్లాడారు. మూడవ అంతస్తు నిర్మాణంలో ఉన్నందున ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వర్షపు నీరు మెట్ల ద్వారా హాస్పిటల్ లోకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు కలిగితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. భూపాలపల్లి డిఎస్పీ వెంట స్థానిక సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వన్నాలను పరామర్శించిన బండారు



వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 16(జనంసాక్షి): హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములును శనివారం పరామర్శించారు.వన్నాల శ్రీరాములుకు ఇటీవల సతీ వియోగం కలిగిన విషయం తెలిసిందే! కాగా హన్మకొండలోని అడ్వకేట్స్ కాలనీలోని వన్నాల శ్రీరాములును ఆయన స్వగృహంలో బండారు దత్తాత్రేయ ఓదార్చారు. అనంతరం దివంగత వన్నాల విజయలక్ష్మి (70) చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జోహర్ వన్నాల విజయలక్ష్మి,అమర్ రహే వన్నాల విజయలక్ష్మి అంటూ నినాదాలు చేశారు.పార్టీ పరంగా వన్నాల రాములు ఆయన కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని బండారు దత్తాత్రేయ గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వన్నాల కుటుంబ సభ్యులు,బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ,డాక్టర్ వన్నాల పావన,వన్నాల జెతిన్ సాయి,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,మాజీ లోకసభ సభ్యులు ఆజ్మీరా సీతారాం నాయక్,మాజీ శాసన సభ్యులు తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు,మార్తినేని ధర్మారావు,గేట్స్,షిప్స్ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్,బీజేపీ సీనియర్ నాయకులు మంద అయిలయ్య,నాగపురి రాజమౌళి,రావు అమరే ందర్ రెడ్డి,రావు పద్మ,ఎడ్ల అశోక్ రెడ్డి,బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు.బండారు దత్తాత్రేయ రాక సందర్భంగా వన్నాల శ్రీరాములు గృహాన్ని పోలీసు జాగిలాలతో తనిఖీ నిర్వహించారు.వరంగల్ పోలీ స్ కమిషనరేట్‌కు చెందిన మందుపాతరలను పసిగట్టే మ్యాక్స్ అనే జాగిల ం రాజ్ కుమార్ నేతృత్వంలో తనిఖీ చేశారు.

## సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లం అశోక్




**తొర్రూరు, ఆగస్టు 16 (జనంసాక్షి):** ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల శిక్షణ తరగతులను జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి జిల్లా నాయకత్వం, శాఖ కార్యదర్శిలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువల ను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, మిగతా రాష్ట్రాలలో ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా ఉన్నారు కాబట్టి మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తరఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్యం కావడానికి ఉపయోగించుకోవాలి వారు అన్నారు. ఆగస్టు 22 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల నాయకులు డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, నాగన్న, సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, సాయిమల్లు, ఉమగాని యాకయ్య, పాల్గొన్నారు.

## ప్రకాష్ రెడ్డిని పరమార్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**మల్హర్, ఆగస్టు 16(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్‌రావు మండల పరది లోని వల్లెంకుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ట్రెడ్ కార్పొరేషన్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి తల్లి ఐత లక్ష్మీ భాయి ఇటీవల మృతి చెందగ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం ప్రకాష్ రెడ్డి ని పరమార్శించి మృతురాలు లక్ష్మీ బాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## క్లాస్ మెంట్ కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం



**పాలకుర్తి, ఆగస్టు 16(జనంసాక్షి):** పాలకుర్తి లోని ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పదవ తరగతి 1993-94 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తోటి క్లాస్‌మెంట్, చిట్యాల (చాకలి) ఐలమ్మ మనవడు, చిట్యాల సంపత్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, శనివారం తోటి స్నేహితులందరూ కలిసి రూ, 40వేల ఆర్థిక సహాయం మృతుడి కుమారుడు చిట్యాల వికాస్‌కు అందజేశారు. ఆపదలో ఉన్న తోటి స్నేహితునికి సహాయం చేయడమే నిజమైన స్నేహితమని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో స్నేహితులు డివిఆర్ శర్మ, వీరమనేని వెంకటేశ్వరరావు, బొగ్గారపు నాగరాజు, చారగొండ్ల శ్రీను, రాపోలు లక్ష్మణ్, మామిండ్ల సొమ్మల్లు, కమ్మగాని పరమేశ్వర్, అక్కినపల్లి ప్రవీణ్, జంపాల సోమేశ్వర్, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన ఇల్లందుల రాజనారయణ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 16 (జనంసాక్షి):**స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం లోని 11వార్డులో ఏదునూరి లక్ష్మి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ శనివారంరోజున మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందుల రానా సాయి, గట్టు లక్ష్మీనారాయణ,ఏదునూరి మొండ య్య, గట్టు లక్ష్మయ్య, వెంకటేష్, ఏదునూరి ప్రశాంత్, చట్ల రామ్ కన్నా, ఇల్లందుల రాజు, గట్టు చిరంజీవి, గట్టు మురళి, గట్టు రాజు పాల్గొన్నారు.

## కివి పాఠశాల యందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 16(జనంసాక్షి):** ఆ దేవదేవుడు శ్రీకృష్ణుడు యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని కరీమాబాద్ కివి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సుమారు 200 మంది బాలబాలికలు శ్రీకృష్ణ గోపిక వేషధారణలో వచ్చి ఆటపాటలతో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొని పిల్లలు చాలా ఆనందించారు. ప్రిన్సిపల్ దాస్ సతీష్ మూర్తి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మా ష్టమి యొక్క విశిష్టతను ప్రాముఖ్యతను పిల్లలందరికీ వివరంగా తెలియ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మార్వో జగదీష్



**ఏటూరునాగారం,ఆగష్టు16(జనంసాక్షి):** మండలంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తుగా అధికారులు జాగ్రత్తలు చేపడుతున్నారు. అకాల వర్షం వలన గోదావరి ప్రవాహం పెరుగుతుందని ప్రజలు గ్రహించాలని తెలియజేశారు. చెరువులు, గోదావరి గేట్లను ఏటూరునాగారం ఎమ్మార్వో జగదీష్, ఆర్ఐ కిరణ్ అధికారులు మండల కాంగ్రెస్ బృందం పరిశీలించారు.రానున్న రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున ఏటూరునాగారం మండల ప్రజలు అప్రమత్తం ఉండాలని అన్నారు .ప్రజలు,రైతులు, పశువుల కాపర్లు, జాలర్లు జాగ్రత్త వహించి, స్వీయ రక్షణ పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, పాల్గొన్నారు.

## 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల అధికారులకు ఉత్తమ పురస్కారాలు



**భీమదేవరపల్లి:ఆగస్టు16(జనంసాక్షి):** 79వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్, సీపీ చేతులమీదుగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన అధికారులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన ఏపీవో కుమారస్వామి, వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న దొంగల రమేష్ విశిష్ట సేవలకు గాను అవార్డును అందుకున్నారు.వీరు ప్రజా సేవా దృక్పథం, గ్రామీణ స్థాయిలో సమర్థవంతమైన పథకాల అమలులో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. పోలీస్ సేవా విభాగంలో విశేష కృషి చేసి, క్రమశిక్షణతో పని చేసిన వంగర పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది దొంగల రమేష్‌కు “ఉత్తమ ఉద్యోగి పురస్కారం” లభించింది.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ శబరిష్ చేతుల మీదుగా రమేష్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. క్రమశిక్షణ, కృషి, ప్రజా సేవలో నిబద్ధతను గుర్తించి ఆయనకు ఈ గౌరవం లభించినట్లు అధికారులు తెలిపారు.

## గనుపసముద్రం చెరువు కట్టను, మత్తడి, బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే



**గణపురం, ఆగస్టు 16( జనంసాక్షి):** మండలం కేంద్రంలోని అంగడి స్థలాన్ని, చెరువు కట్టను, మత్తడి క్రింద ఉన్న బ్రిడ్జిని శనివారం పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ములుగు జంగాలపల్లి నుండి పరకాల వైపుకు వచ్చే లారీలు అధిక లోడ్ తో రావడం వలన బ్రిడ్జి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. లారీలను దారి మళ్లించాలని పోలీస్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లద్దనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెరువు కట్ట ముందు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజలు విద్యుత్ పోల్ లకు దూరంగా ఉండాలని , అన్నీ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, కాంగ్రెస్ నాయకులు చోటే మియా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 150 మంది పేద పిల్లలకు యూనిఫామ్ అందజేత



**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్16(జనంసాక్షి):** వెంకటాపూర్ ఆర్టిసి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని పేద విద్యార్థులకు 150 మంది పిల్లలకు స్కూలు యూనిఫామ్ శనివారం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు హాజరై మాట్లాడుతూ పెద్ద విద్యార్థులు చదువులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీటి పేటీఎం సంజీవ కుమార్,డాక్టర్ రమేష్,సిఈఓ ప్రతాప్,స్టాఫ్ నర్స్ ప్రమీల పాల్గొన్నారు.

## అర్ధరాత్రి భారీ వర్షం ఉప్పొంగిన వాగులు

**మహా ముత్తారం ఆగస్టు 16 (జనంసాక్షి):** ఒక్కసారిగా ఉరుముల మెరుపులతో అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. శనివారం భారీ వర్షం మూలంగా మండలంలోని మేడారం హైవే రోడ్డుకు కేశవాపూర్ పెగడపల్లి మధ్యలో ఉన్న పెద్ద వాగు ఉప్పొంగి వరద ప్రవహించింది. మండల కేంద్రానికి అతి సమీపం లోవిద్యుత్ సబ్స్టేషన్ పోలీస్ స్టేషన్ మధ్యలో ఉన్న వాగు ఉప్పొంగి పోవడంతో మండల కేంద్రానికి అటు ప్రజానీకానికి ఇటు అధికారులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు...

- **వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పురోహితులు వంశీకృష్ణమాచార్యులు**
- **ఉట్టి కొట్టు స్థంభం పాకు కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ**



**ములుగు/వెంకటాపూర్, ఆగస్ట్16(జనంసాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను అంగరంగా వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రోదా రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం రోజున కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉదయం 8.00 గం.లకు స్వామి వారికి అభిషేకాలు, అనంతరం స్వామి అలంకరణ,భక్తులకు దర్శనం, గోత్రనామాలతో సంకల్పం ఆశీస్సులు,తీర్థ ప్రసాదాల వితరణ,మంగళ హారతు లు,భజనలను అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం 4 గంటల నుంచిగోపికా కృష్ణ వేషాధారణతో వచ్చిన చిన్నారులు శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో సందడి చేశారు.అనంతరం యువత ఉట్టి కొట్టడం,స్థంభం పాకడం కార్యక్రమం నిర్వహించారు. భజన మండలి భక్తులు కోలాటం,భజన పాటలు పాడుతూ భక్తి ప్రవాసంతో ఆలయంలో ప్రతిధ్వనించింది.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు మందల చిన్న వెంకటరమణారెడ్డి,కొండ్ల కృష్ణమూ ర్తి,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండలంలో గర్జించిన కల్లుగీత కార్మికులు





**ఏటూరునాగారం- కన్నాయిగూడెం ఆగస్టు 16(జనంసాక్షి):** కల్లుగీత అమరులను యాది చేసుకుందాం హక్కులను సాధించుకుందాం.కల్లు గీత కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే అసెంబ్లీని ముట్టడిస్తాంఅమరుల యాదిలో బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కల్లు గీత కార్మిక సంఘం నాయకులు మారగోని రాజుగౌడ్ కల్లు గీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే పరిష్కారం చేయాలి.ఏజెన్సీ లో రద్దు చేసిన గీత సోసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేయాలి మండల కేంద్రంలోభారీ బైక్ ర్యాలీ కన్నాయిగూడెం మండలం లో గర్జించిన కల్లుగీత కార్మికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తాం కన్నాయి గూడెం కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అమరుల యాధిలో భాగంగా ఆగస్టు 2 నుండి 18 వరకు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున కన్నాయిగూడెం మండలం లోని కొత్తూరు సర్వాయి గ్రామ కల్లు మండువా నుండి లక్ష్మి పురం జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేస్తూ నినాదాలు చేయడం జరిగింది. తండ ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏజెన్సీ సొసైటీలపై ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో మాట్లాడిన మాటలను ఇప్పుడు నిజం చేయాలని రద్దయిన సొసైటీ పునరుద్ధరణ చేసి గీత కార్మికులకు సభ్యత్వం కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. అన్ని సొసైటీలకు చెట్ల పెంపకానికి భూమి కొనివ్వాలని మెడికల్ బోర్డు విధానాన్ని సులభతరం చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా సైట్ ఓపెన్ చేసి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని టూవీలర్ బైకులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా గీత కార్మికులకు పిలుపు నివ్వడం జరిగింది. ఏటూరునాగారం మండల సీనియర్ నాయకులు కూనూరు అశోక్ గౌడ్, తాళ్లపల్లి నరేందర్ గౌడ్, పాలకుర్తి కుమారస్వామి గౌడ్, పాలకుర్తి వెంకటేశ్వర్లు గౌడ్, పాలకుర్తి బిక్షపతి గౌడ్, పాలకుర్తి శ్రీధర్ గౌడ్, తాటి లచ్చులు పాటు 100 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి వ్యయం తగ్గించాలి, పని గంటలు పెంచాలి

- **భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**



**భూపాలపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ అవగాహన సదస్సు సమావేశాలలో భాగంగా కేటీకే 6 ఇంక్లైన్ భూగర్భ గని నందు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ ఎస్ డి ఎల్ యంత్రాలను, నడపాలని భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం విధులకు హాజరు కానీ ఉద్యోగులను కంపెనీ నుంచి తీసివేసే ప్రక్రియ కొనసాగుతుందని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్మికుడు విధులకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం. కవీంద్ర, ఎ జీఎం ఐఈడి జోతి, ఎ జీఎంఎం, మాల ఎర్రన్న, డీజీఎం క్వాలిటీ, కృష్ణ ప్రసాద్,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి.ఫైనాన్స్ మేనేజర్ నరేష్ ,సీఎంఓఐ ప్రెసిడెంట్. నజీర్, కేటీకే 6 ఇంక్లైన్ మేనేజర్. సంపత్, సంక్షేమ అధికారినీ, దీపా పొద్దార్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ ,బొడ్డు అశోక్ పాల్గొన్నారు.

# ద్వితీయ వార్షికోత్సవం



**భూపాలపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** భూపాలపల్లి మంజూరు నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ పవిత్రోత్సవ కార్యక్రమాలను టిటిడి వేద పండితులు భావనారాయణ చార్యుల బృందం చేత ఘనంగా ప్రారంబించడం జరిగింది.మూలవిరాట్‌కి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెన్కో సి ఈ ప్రకాష్ భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**కోటపెల్లి ఆగస్టు 16 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు నీటి ప్రవాహం తగ్గిన తర్వాత చేపట్టి పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని కోటపల్లి మండలం ఎదులబంధం గ్రామపంచాయతీలో తుంతుంగ వాగు సమీపంలో గల చెరువు పక్కన పాక్షికంగా దెబ్బతిన్న ఆర్ అండీబి రోడ్డును మండల తహసిల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డిలతో కలిసి పరిశీలించి నీళ్లు తగ్గిన తరువాత పైపులు వేసి తాత్కాలిక మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం, ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. వర్షాలు ఆగిన తర్వాత దెబ్బతిన్న రోడ్డు ప్రాంతంలో కల్వర్టు మంజూరు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో భారీ వర్షం

- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు
- హైటెక్ సిటీలో నిలిచిన వర్షం నీరు
- ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు





**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 16 (జనంసాక్షి):** గత రెండు రోజుల నుండి వాతావరణం శాఖ అప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం ప్రారంభమైన వర్షం 10 వరకు గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురిసింది .7 గంటల నుండి 9 గంటల వరకు కుంభవృష్టి వర్షం కురిసింది .రెండు గంటలు కుంభవృష్టి వర్షం కురిసింది. రెండు గంటలలో 80 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని సమాచారం. మంచిర్యాల జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి వరద నీరు చేరింది. హైటెక్ సిటీలో భారీగా రోడ్లమీద వరద నీరు నిలిచింది. ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు డ్రైనేజీ సిస్టం సరిగా లేకపోవడంతో వరద నీరు వెంటనే బయటికి పోవడానికి దారి లేక రోడ్లన్నీ జలమయమయ్యాయి. హైటెక్ సిటీలో సంపన్నులు, ఉన్నత వర్గాలు, నాయకులు నివసించే హైటెక్ సిటీలో డ్రైనేజ్ పనిచేయక పోవడంతో రోడ్లపైకి వరద నీరు చేరి రోడ్లన్నీ చిన్నపాటి జలాశయాలను తలపించాయి .ఇతర ప్రాంతాలలో కొన్ని ఇళ్లలోకి వరద నీరు చేరింది. డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతోనే రోడ్లపైన వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు. 20 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ఉన్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో అధికారులు అప్రమత్తమయ్యారు . పైన ఉన్న కడెం ప్రాజెక్టు 17 గేట్లు ఓపెన్ చేసి లక్ష 65 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదలడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతుంది .ఎల్లంపల్లి ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఏరియా నుండి 215501 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి చేరుతున్న నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు 148 అడుగుల గాను నీటిమట్టానికి గాను 146 అడుగుల నీరు చేరింది .20.140 టీఎంసీల పూర్తిస్థాయి నీటిమట్టానికి గాను 17. 8 టీఎంసీల నీరు చేరడంతో అధికారులు శనివారం నాడు సాయంత్రం 62 గేట్లు ఉండగా 20 గేట్లు అర మీటర్ ఎత్తి 53800 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు . గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని పశువులను గోదావరి వైపు వెళ్లకుండా చూడాలని అధికా రులు పేర్కొన్నారు .

# కడెం ప్రాజెక్టు పరిశీలించిన జిల్లా కలెక్టర్

- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**కడెం: ఆగస్టు 16(జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం రోజున సాయంత్రం కడెం ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు, ఇన్ఫ్లో - అవుట్ ఫ్లో వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుండి ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటిని నిరంతరం పరిశీలించాలని సమీప ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పశువుల కాపరులు, రైతులు, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిసర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళరాదని హెచ్చరించారు. అధికారులు నిరంతరం 24 గంటలపాటు అప్రమత్తంగా పనిచేస్తున్నారని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన, అత్యవసర సమయాల్లో ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్‌ను 9100577132 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి ఎన్నో ఉద్యమాలు చేశా

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి



**భూపాలపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా దాసరి తిరుపతిరెడ్డి నియమించారు ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థి దశ నుండి ఏబీవీపీ ద్వారా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పలు ఉద్యమాలు అయోధ్య రామ్ మందిర నిర్మాణం,యూరియా కొరత రైతుల కోసం ధర్నాలు, ఎన్నోసార్లు జైలుకు వెళ్లాను పార్టీ గుర్తించి ఎప్పటికప్పుడు వివిధ హెూదాల్లో పదవులను ఇచ్చారు. రేగొండ మండల అధ్యక్షునిగా రైతు సమస్యలు, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళ నలు, ధర్నాలు, రాస్తారో కోలు నిర్వహించామన్నారు . తన నియమకానికి సహకరి ంచిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్. చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్, వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్రరెడ్డి , మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి , పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలసాని తిరుపతిరావుకి తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాల కారణంగాలో లెవెల్ కాజ్‌వే వద్ద జాగ్రత్తగా ఉండాలి

- సీఐ సాయి రమణ



**ఖానాపురం, ఆగస్టు 16 (జనంసాక్షి):** గత రాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి కనాపురం మండలంలోని అశోక్ నగర్ పాకాల సరస్సు వెళ్లే వాగులు పొంగిపొర్లుతున్నాయని మండలంలోని కాజ్వేల వద్ద ప్రయాణికులు ప్రజలు తగు జాగ్రత్తలు చేపట్టాలని దుగ్గండి సీఐ సాయి రమణ తెలిపారు. శనివారం కానాపురం మండలంలోని పలు రహదారులను, దుగ్గొండి సీఐ సాయి రమణ ఖానాపూర్ -ఎస్సై రఘుపతి పరిశీలించి అధికార యంత్రాంగాన్ని స్థానికులను అప్రమత్తం చేసి జాగ్రత్తగా ఉండా లని అవగాహన కల్పించారు. మండలంలో గత రాత్రి కురిసిన భారీవర్షానికి పలు రహదారులలో ఉన్న వాగులు పొంగిపొర్లుతున్నాయని, చేపల వేటకు ఎవరు వెళ్లవ ద్దని,చేపల వేట మీ కుటుంబానికి శాపంగా మారుతుందని వర్షాల కారణంగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. వాగులు దాటడానికి ఎవరు ప్రయత్నించవద్దని ఎస్ఐ రఘుపతి తెలిపారు. పాఖాల వాగు అశోక్ నగర్- కొత్తగూడెం రహదారి లోలెవెల్ క్యాజ్‌వే వద్ద పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రయాణికు లు,రైతులు వాగు ను దాటే ప్రయత్నం చేయవద్దని, సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా

- సామల మధుసూదన్ రెడ్డి



**భూపాలపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షు లు ఏడు నుతుల నిశిధర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులుగా సామల మధుసూదన్ రెడ్డిగా ప్రకటించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు రావడానికి సహకరించిన భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చా ర్జి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డికి ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు అందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు. గతంలో అర్బన్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు నాతో కలిసి పనిచేసిన పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నాకు ఇప్పుడు ఇచ్చిన బాధ్యతను నా వంతు కృషి చేస్తూ పార్టీని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్ట్ 16 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. బాలికలు గోపికలుగా, బాలురు కృష్ణుని వేషధారణలో అలరించారు. చప్పట్లు, కేరింతల నడుమ ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కందుల సుధాకర్, ఉపాధ్యాయులు సాంబమూర్తి, రాజేందర్, రాజా సాహెబ్, శంకర్, మోహన్, నగేష్, ఆర్ఎస్ఎస్ మండల సంయోజక్ మార్త మార్కండేయ, సుధగాని ప్రమోద్ గౌడ్ పాల్గొన్నారు.

## స్టేట్ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్

- ఉపాధ్యక్షు గా ఎన్నిక



లక్షెట్టిపేట ఆగస్టు 16 (జనంసాక్షి): లక్షెట్టిపేట్ పట్టణానికి నిషా లెనిన్ ని తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్ర స్థాయి యువజన సమాఖ్య (స్టేట్ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్) ఉపాధ్యక్షులుగా ఎన్నిక తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నియామకం పట్ల పరుగులు అభినందన వ్యక్తం చేశారు.

## ప్రధాన రహదారిపై నేల కోరిన భారీ వృక్షం



కడెం: ఆగస్టు 16(జనంసాక్షి): నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా కడెం మండల ంలోని ధర్మాజీపేట్ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో వాహనాలు రాకపోకలకు చాలాసేపటి వరకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్వో ప్రభాకర్, ఎస్సై సాయికిరణ్ ఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో చెట్టును తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండా లని సూచించారు.

## ఘనంగా తీజ్ ఉత్సవం



లక్షెట్టిపేట ఆగస్టు 16 (జనంసాక్షి): లక్షెట్టిపేట పట్టణంలో తీజ్ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు పట్టణంలో డిజె చప్పుళ్లతో ఆనంద ఉత్సాహాలతో నృత్యాలు చేసుకుంటూ తమ సాంప్ర దాయం ప్రకారం ప్రత్యేక బుట్టలను బతుకమ్మ లుగా భావించి ఆట పాటలతో పూజలు చేసి తొమ్మిది రోజులు మహిళలు మొలకెత్తిన బుట్టల ను నెత్తిన పెట్టుకొని సాంప్రదాయ అబద్ధం గా నృత్యాలు చేస్తూ ఆటపాట లతో చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందో ఉత్సాహాలతో మునిగి పోయారు అనంతరం నిమజ్జనం చేశారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరం అయితే తప్ప వాగులు దాటరాదు
- ఎస్పీ కాంతిలాల్ పాటిల్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనంసాక్షి): ఫైల్ నెంబర్2ప్రజలు భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు అధికారి కాంతిలాల్ పాటిల్ తెలిపారు. శనివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని మెట్పల్లి పెద్దవాగు వరద పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అత్యవస అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని, వాగులు దాటవద్దని సూచించారు. జిల్లాలో వరదల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు అత్యవసరమైతే రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్పి వెంట కాగజ్ నగర్ డిఎస్పి రామానుజన్ పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





లక్షెట్టిపేట ఆగస్టు 16 (జనంసాక్షి): జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాల సూచన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 9, 12, 13 వార్డులలో పర్యటించి వార్డులలో చేరిన వర్షపు నీటి స్థితిని పరిశీలించి కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు నీటి నిల్వ పరిస్థితిని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం మంచిర్యాల జిల్లాలో శనివారం రోజున రెడ్ అలర్ట్, ఆదివారం రోజున ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వే లు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించా లని అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలలో నీటి విలువలు లేకుండా తొలగించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శు భ్రపరచాలని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు పరిశీలించి ప్రజల తక్షణ సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ సాధనకు ఉద్యమానికిసై అంటున్న నిమ్మల వాసులు

నిర్మల్ బ్యూరో, ఆగస్టు 16:(జనంసాక్షి): జిల్లాలో విశ్వవిద్యాలయం కోసం నిర్మల్ ప్రజలు,మేధావులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు,ఉద్యోగ, ఉపాధ్యాయ ,విశ్రాంత ఉద్యోగ సంఘాలు గళం వినిపిస్తున్నాయి. జిల్లా ఏర్పడిన ఎన్నో సంవత్స రాలు గడిచినా, ఉన్నత విద్యా అవకాశాల లోటు ఇంకా కొనసాగుతూనే ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి నిర్మల్ జిల్లా విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల కోసం నిజామాబాద్, వరంగల్, హైదరాబాదు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇది పేద విద్యార్థులకు ఆర్థిక భారం పెంచుతోందని జిల్లా ప్రజలు చెబుతున్నారు.నిర్మల్ జిల్లాకు ప్రత్యేకమైన హస్తకళలు, పెయింటింగ్స్, టాయ్స్, వ్యవసాయ పంటలు, అటవీ వనరులు ఉన్న నేపథ్యంలో, ఇక్కడ ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయం స్థాపిస్తే యువతకు నైపుణ్య ఆధారిత విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయని మేధావులు అభిప్రాయ పడుతు న్నారు.జిల్లా ప్రజలు, విద్యార్థి సంఘాలు, కళాకారులు,ప్రజా సంఘాలు,మేధావులు, వైద్యులు కలిసి ఇటీవల సమావేశమై "నిర్మల్ యూనివర్సిటీ సాధన" కోసం ఉద్యమం చేపట్టాలని నిర్ణయించుకున్నాయి.ఇటీవల స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం లో జాతీయ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం సి లింగన్న ను కన్వీనర్ గా,మరో ఐదుగురు మంది సలహా కమిటి సభ్యులుగా, 30మందితో కూడిన స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. త్వరలోనే సంతకాల సేకర ణ, శాంతియుత ర్యాలీలు నిర్వహించి, ప్రజా ప్రతినిధులను కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నారు.జిల్లా ఏర్పాటయి ఏడు సంవత్సరాలు దాటినా, ఇక్కడ ఒక్క విశ్వవిద్యాలయం కూడా లేకపోవడం బాధాకర



ం. గతంలో ఉన్న పిజి కళాశాల సైతం నిధులు, బోధనా సిబ్బంది, మౌలిక వసతులు లేక,అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో మూతబడిపోయింది.నిర్మల్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, తదితర జిల్లాల విద్యార్థులకు దూరభారం తగ్గే అవకాశం ఉంటుంది. యువత భవిష్యత్తు దృష్ట్యా వెంటనే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి" అని స్థానికులు,మేధావులు, ప్రజలు కోరుతున్నారు. నిర్మల్ అభివృద్ధికి విశ్వవిద్యాలయం ఒక పెద్ద సాధన అవుతుందని, ఇది వేలాది కుటుంబాలకు వెలుగులు నింపుతుందని ప్రజల ఆకాంక్ష.

# ఎన్నాళ్ళకు అత్యంత భారీ వర్షం

- ఏరులై పారిన వాగులు, వంకలు
- స్తంభించిన జన జీవనం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి): జిల్లాలో ఎన్నాళ్ళకెన్నాళ్ళకు అత్యంత భారీ వర్షం నమోదయ్యింది. గత కొద్ది రోజుల నుంచి వరణుడు ఊరిస్తూ పోతున్నాడే తప్ప వర్షం మాత్రం కురియక పోవడంతో అందరూ వర్షం కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం అత్యంత భారీ వర్షం కురిసింది.ఉదయం నుంచే పెద్ద పెద్ద శబ్దాలతోఉరుములు, మెరుపులతో హడలెత్తిస్తూ ఆకాశం కారు మబ్బులు కమ్ముకుని చీకటి వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి ఏకధాటిగా అత్యంతభారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా జిల్లాలోనిఅన్ని మండలాల ప్రజలు ఎక్కడికక్కడే వారి వారిఇళ్లకే పరిమితం అయ్యారు. రోజంతా భారీ వంతెనల మీదుగా వర్షపు నీరు ప్రవహించడంతోరాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో వర్షంరికార్డ్ స్థాయిలో కురిసింది. గత 20 రోజుల



నుంచిజిల్లాలో వర్షం ఓ మోస్తరు గానే కురుస్తూ వచ్చింది.కానీ శనివారం కురిసిన భారీ వర్షానికి అటూ రైతులు, ఇటూ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షం ధాటికి జిల్లాలో ఉన్న వాగులు,వంకలు, జలపాతాలు, చెరువులన్నీ నిండిపోయికళ కళ లాడుతున్నాయి.

# భారీ వర్షంతో తెగిన చెరువులు, రోడ్లు

- కొట్టుకు పోయిన పత్తి, వరి





**బెల్లంపల్లి, ఆగష్టు 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో భారీ వర్షానికి చెరువులు కుంటలు తెగిపోయాయి. రోడ్లపై నుంచి వరద నీరు ప్రవహించి రోడ్లు ధ్వంసం అయ్యాయి. నెన్నెల మండల కేంద్రంలోని కుమ్మరి వాగు, ఎర్రవాగు ఉప్పొంగి ప్రవహించాయి. కుమ్మరి వాగు, ఎర్రవాగు పరివాహక ప్రాంతాల్లోని పత్తి, వరి పంటలు ధ్వంసం అయ్యాయి. నెన్నెల మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు వెళ్లే ప్రధాన కట్టుకాలువ కబ్జాకు గురి కావడంతో వరద నీరు దిశ మార్చుకొని పంట పొలాల మీదుగా ప్రవహించడంతో వందలాది ఎకరాల్లో పంటలు పాడై పోయాయి. కుశ్నపల్లి గ్రామంలోని చెరువులు నిండు కుండలా ఉంది. వరద నీరు రోడ్లపై ప్రవహించి, లోతట్టులో ఉన్న ఎస్సి కాలనీలో ఇళ్లలోకి చేరింది. కోణంపేటలోని గొల్ల చెరువు కట్ట తెగిపోయింది. గొల్ల చెరువు ఆయకట్టు 70 ఎకరాలు ప్రశ్నర్థకం అయింది. కుశ్నపల్లి, కోణంపేట నూతన రోడ్డు కోతకు గురై కొట్టుకు పోవడానికి సిద్ధంగా ఉంది. జంగాల్ పేటలో వరద నీరు ఇళ్లలోకి చేరింది. ఖర్జీ వాగు ఉప్పొంగి పోవడంతో దమ్మిరెడ్డి పేటకు రాకపోకలు నిలిచి పోయాయి. గొల్లపల్లి, మన్నెగూడెం, చిత్తపూర్ గ్రామాల్లోను వరద నీరు బీభత్సం సృష్టించింది. జోగాపూర్ మత్తడి వాగు, నెన్నెలలోని ఎర్రవాగు బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిపివేశారు. ఆవడం గ్రామంలో కంపెల చిన్న లక్ష్మికి చెందిన ఇల్లు కూలిపోయింది. నెన్నెల మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోట శ్రీనివాస్ పటేల్ వరద నీరు వెళ్ళడానికి జేసీబీతో తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. కన్నెపల్లి, నెన్నెల మండలాల్లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సందర్శించి ధ్వంసం అయిన పంటలను పరిశీలించారు. వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద బీభత్సం కారణంగా ఎర్రవాగు బ్రిడ్జిపై నుంచి రాకపోకలపై జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ఆయన వెంట నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, ఎంపీవో శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

# భారీ వర్షం అతలాకుతలం

**బెల్లంపల్లి, ఆగష్టు 16, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో శనివారం కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గం మొత్తం అతలాకుతలం అయింది. బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ కాలువలను తలపించాయి. ముఖ్యంగా రాం నగర్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఒక్క రోజే భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బెల్లంపల్లిలో 47.2 మిల్లి మీటర్లు, కాసిపేటలో 77.4 మిల్లి మీటర్లు, తాండూర్ 17.2 మిల్లి మీటర్లు, నెన్నెల 68.8 మిల్లి మీటర్లు, బిమిని 10.4, కన్నెపల్లి 27.6, వేమనపల్లి 110.6 మిల్లి మీటర్ల వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లో వరద నీరు చేరిపోవడంతో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. సింగరేణి క్వార్టర్లలో సైతం నీరు నిలిచి పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు శిథిలావస్థకు చేరిన క్వార్టర్లు కేటాయించడంతో క్వార్టర్ల స్లాబ్ పగుళ్ళు తేలి నీరు ఇంట్లోకి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీ టైప్ క్వార్టర్లకు నెలకు యాజమాన్యం 12000 వేల రూపాయలు అద్దె పేరిట కోత విధిస్తుందని, ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితుల్లో జీవనం కొన్నసాగిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారు లు స్పందించి క్వార్టర్లకు మరమ్మత్తులు చేయాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.



వరద ప్రవాహం అధికంగా ఉంటే వెంటనే ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్ష సూచన ఇంకా ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమంత్తంగా ఉండాలి

- భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదలు పెరగడంతో జిల్లా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పాకాల వాగు వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**గూడూరు, ఆగస్టు16(జనంసాక్షి):** జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా(ఇంచార్జి)కలెక్టర్ లెనిన్ వత్సల్ టాప్పో అన్నారు. గూడూరు మండల కేంద్రంలోని పాకాల వాగు వరద పరిస్థితిని శనివారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగు వరద పెరగడంతో,ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడూరు – నెక్కొండ,కేసముద్రం రహదారి మధ్యలో రాకపోకలను నిలిపివేయడం జరిగిందని, పోలీస్ సిబ్బంది భారీ కేడ్లు వేసి,అటు వైపుగా ఎవరిని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు .అధికారులు కార్యస్థానంలోనే ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్,ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని,ఎలాంటి విపత్తులను ఆయన ఎదుర్కోవడానికి వారి సేవలు వినియోగిం చుకోవాలన్నారు.వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి, కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని,లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి,వెంట వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆయన వెంట స్థానిక తహసిల్దార్ ఎన్.నాగభవాని, ఎంపీవో సత్యనారాయణ,ఇరిగేషన్ డిఈ,సీఐ సూర్య ప్రకాష్,ఎస్ఐ గిరిధర్ రెడ్డి,జీపీ కార్యదర్శి అశోక్,రెవెన్యూ,పోలీస్,గ్రామ పంచాయతీ సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన బలరాం జాదవ్

**నెరడిగొండ ఆగస్టు16(జనంసాక్షి):** భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లల్లో చేరి బట్టలు దుప్పట్లు తడిసి పోయాయి.ఇందులో భాగంగా శనివారం రోజున బజార్హత్నూర్ మండలం సుంగుగూడ (జల్లుగూడ) గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు నీళ్లు వరదల వచ్చి ఇళ్లలో చేరడంతో బట్టలు దుప్పట్లు తడిచి పోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సింగుగూడకు వెళ్లి దుప్పట్లు పంపిణీ చేశారు.సహాయం చేసినందుకు బలరాం జాదవ్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగ వాజ్ పేయి వర్ధంతి

- ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,రాకేష్ రెడ్డి



**నిర్మల్ రూరల్,ఆగస్టు16(జనంసాక్షి):** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గొప్ప నాయకుడిగా కీర్తి గడించిన వ్యక్తి అటల్ బిహారి వాజ్ పేయి అని నిర్మల్, ఆర్మూర్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,పైడి రాకేష్ రెడ్డి తెలిపారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా వాజ్పేయి భారతదేశానికి అద్భుతమైన సేవలను అందిం చారని కొనియాడారు.రహదారుల నిర్మాణంతో దేశాన్ని పరుగులు పెట్టిం చి,ప్రజల గుండెల్లో గొప్ప నాయకుడిగా పేరు సంపాదించారని తెలిపారు. వాజ్పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు.

# జిల్లాను ముంచెత్తిన భారీ వర్షం

- సహాయక చర్యలు చేపట్టిన కలెక్టర్, ఎస్పీ



**ఆదిలాబాద్ ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లాలో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం ముంచెత్తింది. వర్షం ధాటికి ప్రజలు అతలా కుతలం అయ్యారు. వర్షం కారణంగా రోడ్లన్ని పూర్తిగా జల మాయమయ్యాయి. పట్టణం కు శివారు ప్రాంతంలో ఉన్న కాలనీలన్ని నీట మునిగి పోయాయి. ఏకధాటిగా కురిసిన వర్షానికి ప్రజలు ఉక్కిరి బిక్కిరి ఐపోయారు. శివారు కాలనీల్లో నీటిలో చిక్కుకు పోయిన వారిని కాపాడేందుకు కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు రంగంలో దిగి పరిస్థితిని సమీక్షించి వారిని కాపాడేందుకు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# స్వర్ణ ప్రాజెక్టు పోటెత్తిన వరద నీరు

- మూడు గేట్లు ఎత్తివేత
- ప్రాజెక్టును సందర్శించి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**సారంగాపూర్,ఆగస్ట16, (జనంసాక్షి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు స్వర్ణ ప్రాజెక్ట్ లో వరద నీరు చేరడంతో అధికారులు శనివారం మూడు గేట్లు ఎత్తారు. స్వర్ణ ప్రాజెక్టును నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది పరివాహక ప్రాంత ప్రజలు ప్రదేశాలకు వెళ్లరాదని మహారాష్ట్రలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నవేళ మహారాష్ట్ర నుంచి దిగువ ప్రాంతమైన స్వర్ణ ప్రాజెక్టుకు భారీ వరద నీరు చేరుతుంది. కావున స్వర్ణ ప్రాజెక్టు మూడు గేట్లు తెరిచి ఉంచారు. దిగువ ప్రాంతాల ఉన్న అన్ని గ్రామాలలో ఉన్న పశువుల గొర్ల కాపర్లు చేపలు పట్టేవారు వెళ్ళొద్దని తెలిపారు. దిగువ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిషోర్ తహసీల్దార్ శ్రీదేవి , ప్రాజెక్టు అధికారు లు , సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, మండల కాంగ్రెస్ నాయకులు దశరథ రాజేశ్వర్, బొల్లోజు నర్సయ్య, రాజేశ్వరరావు, ఓలత్రి నారాయణరెడ్డి, ఉట్ల రాజేశ్వర్, తేజ్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై రోడ్డు వేయించాలని గ్రామస్తుల ఆందోళన

- ముళ్లకంచెలు వేయడంతో రోడ్డు బ్లాక్
- ఎంపీడీవో కోట ప్రసాద్ హామీతో ఆందోళన విరమణ



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 16 (జనం సాక్షి) :** ప్రధాన రహదారిపై వదిలేసిన 1 కిలోమీటర్ పరిధిలో రోడ్డు వేయాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. రోడ్డుపై తుమ్మ చెట్ల ముళ్లకంచలు వేసి రాకపోకలను పూర్తిగా బంద్ చేయించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ,కాగజ్ నగర్‌దహగం ప్రధా రహదారిపై బట్టుపల్లిఅందవెల్లి గ్రామాల మధ్య 1 కిలోమీటర్ పరిధిలో గతంలో వివస్పదంగా ఉండగా, అధికారులు రోడ్డు వేయకుండా వదిలిపెట్టారు. 2016 సంవత్సరంలో కాగజ్ నగర్ నుండి దహగం మండల కేంద్రం వరకు సుమారు 30 కిలోమీటర్ల పొడవునా డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కానీ బట్టుపల్లి అందవెల్లి గ్రామాల మధ్య 3 గురు రైతులు రోడ్డు నిర్మాణం వల్ల తమ భూమిని కోల్పోతున్నమని పేర్కొంటూ , కోర్టులో కేసు వేశారు. దీంతో కోర్టు ఆదేశాలతో సంబంధిత కాంట్రాక్టర్ 1 కిలోమీటర్ పొడవున రోడ్డు నిర్మాణం చేపట్టకుండా వదిలిపెట్టారు. దశాబ్ద కాలంగా ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీంతో పలుమార్లు విద్యార్థులు సైతం రోడ్డు వేయించాలని ఆందోళన చేశారు. గత జులై మాసంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. శనివారం గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచలు వేయడంతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న కాగజ్ నగర్ మండల ప్రజాపరిషత్ అధికారి కోట ప్రసాద్ అక్కడి చేరుకొని పరిస్థితి పై సమీక్ష నిర్వహించారు. వెంటనే ఎంపీడీవో ప్రసాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ తో, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లకు ఇక్కడ పరిస్థితిని వివరించారు. గత జూలై మాసంలో విద్యార్థులు ఆందోళన చేయగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాల్వా హరీష్ బాబు జిల్లా కలెక్టర్ మాట్లాడి రోడ్డు తాత్కాలిక మరమ్మత్ కోసం గ్రావెలింగ్ రోడ్డు నిర్మాణం కోసం రు.2.5 లక్షలు మంజూరు చేయించారు. దీంతో తాత్కాలికంగా గ్రావెలింగ్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. కానీ కొంతమంది అక్రమార్కులు ఇసుకను పెద్దవాళ్ల నుంచి ప్రతిరోజు తరలించడంతో రోడ్డు పూర్తిగా గుంతల మాయమై బురదమయం అయింది. దీంతో గ్రామస్తులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. విషయం తెలుసుకున్న తాహ సిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమారస్వామి, పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్లు కళ్యాణ్, సందీప్ల సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కోట ప్రసాద్ ఆందోళన చేస్తున్న ప్రజలకు పరిస్థితిని పూర్తిగా వివరించారు. కోర్టులో వేసిన కేసు పూర్తయిందని, త్వరలోనే గతంలో ఉన్న రోడ్డు పైనే శాశ్వత రోడ్డు ( బీటి రోడ్డు) నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలను సంబంధిత ఉన్నత శాఖ అధికారులకు పంపించినట్లు తెలిపారు. త్వరలోనే శాశ్వత రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఎంపీడీవో కోట ప్రసాద్ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన వివరించారు.

## భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

జంపన్న వాగు పై సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుంది అని ఇలా పర్యాటకులను ఆకట్టుకునేలా అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నా కొడుకు చదువుకు సాయం చేయండి

ప్రవేశ పరీక్ష రాసి ఢిల్లీ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులో సీటు సాధించాడు. అడ్మిషన్, హాస్టల్ ఫీజు లక్ష రూపాయలకు పైగా ఉండటంతో అంత డబ్బు కట్టలేక వంశీ ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తన కొడుకు చదువుకు సహకరించాలని తల్లి మాజీ దాతలను వేడుకుంటోంది. దాతలు 7674852691 ( భూక్య కళ్యాణి) నెంబర్ కి ఫోన్ పే చేసి తన కొడుకు పై చదువులకు సహాయం చేయాలని కోరుతోంది పేద తల్లి.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నెరడిగొండ ఆగస్టు16(జనంసాక్షి):** భారీ వర్షాల కారణంగా ఇచ్చోడ మండల కేంద్రంలో వర్షపు నీటిలో మునిగిన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను అలాగే కేజీబీవీ పాఠశాలను పలు మండల కాలనీల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సందర్శించారు. భారీ వర్షల కారణంగా ఇచ్చొడ మండల కేంద్రంలో గల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వర్షపు నీరు వచ్చిందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి రాగానే భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తక్షణమే పాఠశాలకు చేరి పరిస్థితులనుపరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ధైర్యం చెప్పారు.

## స్వర్ణ ప్రాజెక్టు పోటెత్తిన వరద నీరు ఐదు గేట్లు ఎత్తివేత





- ప్రాజెక్టు ను సందర్శించి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సారంగాపూర్,ఆగస్ట16 (జనంసాక్షి) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు స్వర్ణ ప్రాజెక్ట్ లో వరద నీరు చేరడంతో అధికారులు శనివారం 5 గేట్లు ఎత్తి 80 వెల్ క్యూసెక్కుల నీటిని వదిలారు. స్వర్ణ ప్రాజెక్టును నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది పరివాహక ప్రాంత ప్రజలు ప్రదేశాలకు వెళ్లరాదని మరియు మహారాష్ట్ర లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నవేళ మహారాష్ట్ర నుంచి దిగువ ప్రాంతమైన స్వర్ణ ప్రాజెక్టుకు భారీ వరద నీరు చేరుతుంది. కావున స్వర్ణ ప్రాజెక్టు మూడు ఐదు తెరిచి ఉంచారు. దిగువ ప్రాంతాల ఉన్న అన్ని గ్రామాలలో ఉన్న పశువుల గొర్ల కాపర్లు చేపలు పట్టేవారు వెళ్ళొద్దని తెలిపారు. దిగువ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిషోర్ తహసీల్దార్ శ్రీదేవి , ప్రాజెక్టు అధికారులు , సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, మండల కాంగ్రెస్ నాయకులు దశరథ రాజేశ్వర్, బొల్లోజు నర్సయ్య, రాజేశ్వరరావు, ఓలత్రి నారాయణరెడ్డి, ఉట్ల రాజేశ్వర్, తేజ్ నాయక్ పాల్గొన్నారు

## ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాల, కళాశాలలో పరిశీలన



**నెరడిగొండ, ఆగస్టు16 (జనంసాక్షి) :** వరుణదేవుడు కరుణించడంతో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టి నీటి ప్రవాహం తగ్గిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం రోజున ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలోకి వరద నీరు చేరడంతో ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి లు సందర్శించి పరిశీలించారు. టిటి డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల,పాఠశాల ప్రహరీ గోడ గతంలో కూలిపోవడం వలన ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రహరీ గోడ లేనందున స్కూల్ ఆవరణలోనికి వర్షం నీరు చేరాయి. వరుణదేవుడు కరుణించడంతో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండవ అంతస్తులోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రహరీగోడ నిర్మాణానికి రూ.60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వర్షాకాలం పూర్తికాగానే యుద్ధప్రాతిపదికన ప్రహరీగోడను నిర్మించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమాచారం అందించాలని తహసీల్దార్ సత్యనారాయణ ను కలెక్టర్ ఆదేశించారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ అభిలాష్ అభినవ్**



**కడెం, ఆగస్టు 16(జనం సాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టు పరిసరాలకు ఎవరూ వెళ్లరాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రదేశాలకు ఎవరూ వెళ్లవద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు తమ పశువులను నది-వాగుల దారుల్లోకి తీసుకెళ్లకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షణలో భాగంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కడెం, స్వర్ణ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో దిగువ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి చేపలు పట్టేవారు, రైతులు, ఇతరులు వెళ్లకూడదని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ఎన్ డి ఆర్ఎఫ్ టీంలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- లో లెవెల్ కాజ్ వేల వద్ద భారీ కేడ్లు బందోబస్తు
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సందర్శించిన కలెక్టర్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 16 (జనంసాక్షి) :** వాతావరణ శాఖ సూచన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజారక్షణ లో భాగంగా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులో నీటిమట్టం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ … రానున్న 24 నుండి 36 గంటలు భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శనివారం మంచిర్యాల జిల్లాలో రెడ్ అలర్ట్, ఆదివారం ఆరెంజ్ అలర్ట్ ఉందని, ప్రజారక్షణ దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 16.4 టి.ఎం.సి. నీరు ఉందని, ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరుగుతుందని, ప్రాజెక్టులో 17 టి.ఎం.సి. నీటిమట్టం దాటితే ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. టామ్ టామ్ ద్వారా నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లకుండా, వాగు, నది దాటకూడదని ప్రజలకు తెలియపరచడం జరుగుతుందని తెలిపారు.

# చెన్నారావుపేటలో భారీ వర్షం!

- పొంగుతున్న వాగులు, వంకలు...
- మత్తల్లు పోస్తున్న చెరువులు, కుంటలు...
- పాత ముగ్దుంపురం లోలెవెల్ కాజ్వే పై నుండి ప్రవహించిన వరద నీరు..
- నర్సంపేట నెక్కొండకు నిలిచిన రాకపోకలు...
- వాగు ఉధృతి తగ్గాక యధావిధిగా కొనసాగిన రాకపోకలు...



చెన్నారావుపేట, ఆగస్టు 16 (జనం సాక్షి): చెన్నారావుపేటలో భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. దీంతో గ్రామాలలోని చెరువులు, కుంటలు నీటితో నిండుకొని మత్తల్లు పోస్తున్నాయి. వాగులు వంకలు నీటితో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని పాకాల, వట్టె వాగు, మున్నేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తూ పరవళ్ళు తొక్కుతున్నాయి. నర్సంపేట నెక్కొండకు వెళ్లే ప్రధాన రహదారిలో పాత ముగ్దుంపురం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్వే పై నుండి వరద నీళ్లు ప్రవహించాయి. దీంతో అప్రమత్తమైన మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, గిర్దావర్ మహమ్మద్ రషీద్ లు పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బందితో బారీ కేడ్లను అడ్డుగా పెట్టించి లో లెవెల్ కాజ్వే పైనుండి వాహనాలు వెళ్లకుండా రాకపోకలను నిలిపివేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు లో లెవెల్ కాజ్వే పైనుండి వాహనాలు వెళ్లకుండా ఆపివేశారు. అనంతరం వరద ఉధృతి తగ్గాక వాహనాలను యధావిధిగా పంపించారు. నాలుగు గంటల పాటు నర్సంపేట నెక్కొండ మీదుగా రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. చెన్నారావుపేట మండలంలో శుక్రవారం రాత్రి 54.8 మిమి, శనివారం ఉదయం 57.0 మిమి వర్షపాతం నమోదైనట్లు గిర్దావర్ మహమ్మద్ రషీద్ తెలిపారు.

## కూలిన మాజీ ఎమ్మెల్యే ఇంటి పైకప్పు



బెల్లంపల్లి, ఆగష్టు 16, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు సింగరేణి యాజమాన్యం కేటాయించిన సింగరేణి క్వార్టర్ పైకప్పు శనివారం కురిసిన భారీ వర్షానికి కూలింది. ప్రమాద సమయంలో ఎవరు క్వార్టర్ లో లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఒకవేళ ఎవరైనా ఉండుంటే పెను ప్రమాదం సంభవించేది. తనకు కేటాయించిన సింగరేణి క్వార్టర్ ప్రమాదకరంగా ఉందని, మరమ్మతులు చేయించాలని సింగరేణి అధికారులను ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఒకవేళ మేము అదే క్వార్టర్ లో నివాసం ఉండుంటే ప్రాణాలతో ఉండేవారం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు శిథిలావస్థలో ఉన్న కంపెనీ క్వార్టర్లకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్, ఆగస్టు16(జనం సాక్షి) :** సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన నర్సాగౌడ్ కుమారుడు సుధాకర్ గౌడ్ ఇటీవల తీవ్ర గాయాలపాలై హైద్రా బాద్ లో చికిత్స పొందుతూ 12 తేదీన మరణించినరు. ఈ విషయం తెలుసు కున్న సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి శనివారం రోజున సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించారు.మృతికి గల కారణాలను తెలుసుకొని సానుభూతిని వ్యక్తం చేశారు.వారి వెంట సారంగాపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ రాజ్ మహమ్మద్, అడెల్లి రాజేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి తిరుపతి రెడ్డి



**రేగొండ ఆగస్టు 16 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా దాసరి తిరుపతిరెడ్డి ని నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశీధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చంద్ర రావు ఆదేశాల మేరకు నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాసరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 1988లో విద్యార్థి దశ నుంచే ఏబీవీపీ, బిజెపి లో పనిచేస్తూ వచ్చానని తెలిపారు. 1991లో అయోధ్య సమస్యలపై కేసులు ఎదుర్కొన్నానని అన్నారు. వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కూడా పనిచేశానని, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సేవలందించినట్లు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నిర్మల్ రూరల్,ఆగస్టు16(జనం సాక్షి) :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని గండి రామన్న సాయిబాబా ఆలయ ఆవరణలో ఉన్నటువంటి గోశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గోమాతలకు పండ్లు,ఆకుకూరలు తినిపించారు.ఈ కార్యక్రమంలో సాయి దీక్ష సేవాసమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి,జైపాల్ రెడ్డి, నందు, శ్రీనివాస్,నారాయణరెడ్డి,ముత్యంరెడ్డి లింగారెడ్డి, పూజారులు ఆస్తోస్ ఆనంద మహారాజ్,భక్తులు పాల్గొన్నారు.

## జానపద జాతరను విజయవంతంచేయండి:తాళ్లసునీల్

**నర్సంపేట ఆగస్టు 16 ( జనం సాక్షి) :** భాషా సాంస్కృతిక శాఖ మరియు అందరిటీవీ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీనా కాలోజి కళాక్షేత్రంలో జరిగే జానపద జాతర వాల్ పోస్టర్ ను నర్సంపేట డివిజన్ కేంద్రంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ తాళ్ల సునీల్ శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వరంగల్ శంకరు. సారంగపాణి వారి జ్ఞాపకాల ను నెమరువేస్తూ. వారి ఆత్మకు శాంతి కలగాలని. కలల రూపంలో పాటలు రూపంలో గుర్తు చేస్తూనట్లు తెలిపారు. జానపదానికి జవసత్తువలు నింపి ప్రపంచ వ్యాప్తం చేసిన, జానపదానికి రెండు కండ్ల లాంటి వారు వరంగల్ శంకరన్న సారంగ పాణిలు అని అన్నారు.శ్రమను మరిచేందుకు జన గొంతు నుండి పుట్టుకొచ్చిన జానపదం సినీ ప్రపంచాన్ని సైతం ఆశ్చర్యానికి గురిచేసిన సంగతి ఆనాడు శంకర్ సారంగపాణిలు ఆలపించిన గేయాలే నిదర్శనం అని అన్నారు. నేడు కాసుల కక్కుర్తి కోసం జానపదం పేరుతో డీజే పాటలను పేరడి పాటలను జాన పదాలు అని జనం గుండె గొంతు నుండి వచ్చిన జానపదాలను అపహాస్యం చేస్తున్నా రని వాపోయారు. జానప దాలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో వరంగల్ శంకర్ సారంగపాణిల వారసత్వాన్ని కొనసాగించడం కోసం వారు ఆలపించిన నాటి జానపద పాటలు నేటి తరానికి అందించడం కోసం ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులందరూ, ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని వరం గల్ శంకర్ సారంగపాణిల యాదిలో జానపద జాతరను జయప్రదం చేయాలని కోరారు.

## అవసరమైతే తప్ప బయటకు రాకండి.. సిఐ దారం సురేష్




**ములుగు,ఆగస్ట్16(జనం సాక్షి):** వాతావరణ శాఖ తెలిపినట్లుగా శనివారం రోజున సాయంత్రం మరియు రాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని తెలిపారు. దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని పేర్కొని, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు,రైతులు, స్థానిక సిబ్బంది మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు.రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించి నప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదిం చవచ్చునని తెలిపారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సమీప అధికారుల నంబర్లకు సమాచారం ఇవ్వగలరని సిఐ సూచించారు.

## మూగజీవులను కాపాడిన పోలీసులు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 16(జనంసాక్షి):** ప్రజల రక్షణతో పాటు మూగ జీవాల రక్షణ కూడా తమ బాధ్యత అని నిరూపించారు రామకృష్ణాపూర్ పోలీసులు. వివరాల్లోకి వెళ్తే గత శుక్రవారం రాత్రి నుండి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆర్కే1 సమీపంలోని పాలవాగు ఒడ్డున గల వ్యవసాయ భూమిలో ఉన్న పశువుల కొట్టంలో ఉన్న ఆవులు, మేకలు వరదలో చిక్కుకున్నాయి. స్థానిక ప్రజలు పట్టణ ఎస్సై రాజశేఖర్ కు సమాచారం అందించగా వెంటనే హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కానిస్టేబుళ్లు మూగజీవాలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని బావించి, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఒక కర్ర సహాయంతో కానిస్టేబుల్ జంగు వరదలో ఈదుతూ వెళ్ళి కొట్టం వద్ద వరదలో చిక్కుకున్న పశువులను ఒడ్డున చేర్చారు. ఇంతటి సాహసాన్ని చేసిన జంగు, వెంకటేశ్వర్లు లకు పశువుల యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. వరదలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి మూగ జీవాలను కాపాడిన జంగును ఉన్నతాధికారులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## టేకుమట్లలో నేటి నుండి నూతన రేట్లు

### నాయి బ్రాహ్మణ సేవా సంఘంమండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్

**టేకుమట్ల ఆగస్టు 16 (జనంసాక్షి) :** టేకుమట్ల మండల ,నాయి బ్రాహ్మణుల జీవనోపాధి రక్షణను దృష్టిలో ఉంచుకొని శ్రీ లక్ష్మీనరసింహ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన రేట్ల పట్టికను ఆవిష్కరించి,రేట్ల పట్టికను అమల్లోకి తీసుకురానున్నట్టు మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారినా కూడా కనీస జీవనోపాధి లేని పరిస్థితుల్లో ఉన్న నాయి బ్రాహ్మణుల బాధలను దృష్టిలో ఉంచుకొని ఈ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెరిగిన ధరలు, సామాన్య ఖర్చులతో జీవితాన్ని గడపడం కష్టంగా మారిందని, అందువల్ల మండల ప్రజలు ఈ రేట్లను అర్థవంతంగా స్వీకరించాలని కోరారు. ఈ రేట్ల పట్టికను మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, కోశాధికారి నీలిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేడిపెల్లి మొగిలి, మురహరి రవి, చెన్న సరత్వం, గౌరవ అధ్యక్షులు మేడిపెల్లి సారయ్య, ముఖ్య సలహాదారులు సోన్నాయిల మల్లయ్య, మురహరి సాంబయ్య, మేడిపల్లి సారయ్య, నిడిగొండ సంతోష్, నిడిగొండ సుధాకర్, యూత్ నాయకులు మేడిపెల్లి శివ కోటి, ముత్యాల రాజు మరియు మండల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.